క్లుప్తంగా

నేడు వీడియో కాన్ఫరెన్స్

సుల్తానాబాద్: జిల్లాలోని పలు రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు తెలిపారు. మంగళవారం 10 గంటలకు సమగ్ర వ్యవసాయ విధానం.. డ్రోన్లతో వ్యవసాయం అనే కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్నట్లు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టెట్ ఫీజు తగ్గించాలని వినతి

మంథని: పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా టీచర్స్ ఎంట్రన్స్ టెస్ట్ ఫీజు తగ్గించాలని మంథనికి చెందిన విద్యార్థి సంఘం నాయకుడు బెజ్జంకి డిగంబర్ ముఖ్యమంత్రికి పోస్టు ద్వారా పంపిన వినతిలో పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో విద్యార్థులకు మేలు జరిగేలా నిర్ణయం ప్రకటించాలని కోరారు.

పుస్తెమెట్టెలు అందజేత



పుస్తెమెట్టెలు అందజేస్తున్న స్వర్ణకారుల సంఘం నాయకులు

ఓదెల: ఓదెల గ్రామంలో వెలిసోజు శంకరచారి–ఉమాదేవి కూతురు వివాహానికి పెద్దపల్లి స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు ఆధ్వర్యంలో సోమవారం పుస్తెమెట్టెలను అందజేశారు. సంఘం ప్రతినిధులు 25కిలోల చొప్పున బియ్యం అందజేశారు. నాయకులు కొండపాక నర్సింహచారి, బస్వపాత్రుని రాం బ్రహ్మం, శ్రీధర్‌చారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పితృవియోగం



పాడె మోస్తున్న ఈద శంకర్‌రెడ్డి, నూనేటి సంపత్

కాల్వశ్రీరాంపూర్: తారుపల్లి మాజీ సర్పంచ్ బైరం రమేశ్ తండ్రి యాదగిరి(65) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి పరామర్శించారు. అంతిమ యాత్రలో ఈద శంకర్‌రెడ్డి పాల్గొని పాడె మోశారు. మొట్లపల్లి, మీర్జంపేట ఎంపీటీసీలు కౌసల్య, జనార్దన్‌రెడ్డి, మాజీ సర్పంచులు ఎం.సదానందం, రామిడి తిరుపతిరెడ్డి, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ తదితరులున్నారు.



యైటింక్లయిన్‌కాలనీ: ఆనందంగా వేడుకలు జరుపుకుంటున్న యువకులు



రామగుండం: హోలీ సంబరాల్లో రైల్వే ఉద్యోగులు



కమాన్‌పూర్‌లో..

అంబరం.. రంగుల సంబరం..

జిల్లాలో సోమవారం హోలీ పండుగ వేడుకలను ప్రజలు సంబరంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆనందోత్సాహాలతో ఆడారు. రంగుల నీళ్లు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరూ పండుగను జరుపుకున్నారు. ముఖ్యంగా చిన్నారులు, యువకులు కేరింతలు కొడుతూ ఆడారు. కొందరు ఆడిన తర్వాత కుంటలు, చెరువులు, బావులు, వాగుల్లో స్నానం చేశారు. మరికొందరు దావత్ చేసుకున్నారు. రోజంతా సరదాగా గడిపారు.

– పెద్దపల్లిరూరల్/రామగుండం/గోదావరిఖని/మంథని/సుల్తానాబాద్/ఓదెల/కమాన్‌పూర్/పాలకుర్తి/జ్యోతినగర్/ముత్తారం/యైటింక్లయిన్‌కాలనీ/ధర్మారం/సుల్తానాబాద్‌రూరల్/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/రామగిరి



పాలకుర్తి: బసంత్‌నగర్‌లో రంగులు పూసుకుంటున్న యువకులు



సుల్తానాబాద్‌లో హోలీ ఆడుతున్న చిన్నారులు



పెద్దపల్లిరూరల్: బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద..



గోదావరిఖని: హోలీ ఆడుతున్న మహిళలు



పెద్దపల్లిరూరల్: రాజస్థానీ సేవాసమాజ్ ఆధ్వర్యంలో..



రామగిరి: సెంటనరీకాలనీలో ఎస్సై సందీప్, పోలీస్ సిబ్బంది..



జూలపల్లి: తేలుకుంటలో ఆడుతున్న మహిళలు, చిన్నారులు



సుల్తానాబాద్‌రూరల్: హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎస్సై శ్రావణి, పోలీస్ సిబ్బంది



ఓదెలలో యువకుల సందడి



కాల్వశ్రీరాంపూర్‌లో యువకుల ఆనందోత్సాహం



మంథని: రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



ముత్తారంలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



జ్యోతినగర్: హోలీ కేరింత

స్థానిక అవసరాలకు ఉచిత ఇసుక

- ఇంటి నిర్మాణం, అభివృద్ధి పనులకు కూడా..
- ట్రాక్టర్లు, ఎడ్లబండ్లకు ఉచితం
- ఉల్లంఘిస్తే చర్యలు

సుల్తానాబాద్: స్థానిక అవసరాలు, నూతనంగా ఇంటి నిర్మాణం, అభివృద్ధి పనులకు ట్రాక్టర్ల ద్వారా మానేరు, హుస్సేమియా వాగు, గోదావరి నుంచి ఉచితంగా ఇసుకను తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన సమావేశంలో భూగర్భ గనుల శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో ట్రాక్టర్ యజమానులు ఇబ్బందులు తొలిగినట్లేనని భావిస్తున్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి బెన్హర్ మహేశ్‌దత్ ఎక్కా మార్చి 23 శనివారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఇసుక తవ్వకాల నిబంధనలు–2015ను అమలు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. గతంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీల పేరున పంచాయతీలు, ఇసుక ట్రాక్టర్ ద్వారా డబ్బులు వసూలు చేసేది. ఈ జీవోతో వసూలు చేసే అవకాశం లేదు.



స్థానిక అవసరాలకు ఇసుకను తీసుకెళ్తున్న ట్రాక్టర్ యజమానులు

ఇంటి నిర్మాణానికి వెసులుబాటు

జిల్లాలో గోదావరి, మానేరు, హుస్సేమియా వాగులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవద్దని పోలీసులు, భూగర్భ గనుల శాఖ, రెవెన్యూ అధికారులకు సూచించారు. గతంలో ట్రాక్టర్ యజమానులు ఒక ట్రాక్టర్ ఇసుకకు రూ.2,500 నుంచి 3,500 వరకు సొమ్ము చేసుకునేవారు. ఇంటి యజమానులతోపాటు అభివృద్ధి పనులకు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం రూ.1,000 నుంచి 1,200కే ఇసుక ట్రాక్టర్ ఒకటి సుల్తానాబాద్‌తోపాటు చుట్టుపక్కల, పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు వెళ్తోంది. దీంతో ఇంటి నిర్మాణంతోపాటు అభివృద్ధి పనులు చేసే వారికి కొంత వెసులుబాటు కల్పించారు.

జిల్లాలో ఇలా..

పెద్దపల్లి, రామగుండం, పాలకుర్తి, అంతర్గాం, ముత్తారం, మంథని, సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్‌ల్లో మానేరు వాగు ఉండగా.. జూలపల్లి, ఎలిగేడులో హుస్సేమియా వాగులో ఉన్న ఇసుకను తోడుకునే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. దాన్ని ఆసరాగా చేసుకొని ఇసుక లారీల ద్వారా తరలించే అవకాశం లేదు. మానేరు వాగుల్లో టెండర్ కైవసం చేసుకున్న లారీల యజమానులు ఇసుకను తరలించేందుకు అనుమతిని ఏడాది పొడిగించుకున్నారు.

మన ఇసుక.. మన వాహనం

సాండ్ టాక్సీ పాలసీ(ఫిబ్రవరి 16, 2020)లో ఆన్‌లైన్లో ఇసుక బుక్ చేసుకొని ట్రాక్టర్ ద్వారా ఇంటికి తెచ్చుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. జిల్లా వ్యాప్తంగా 350కి పైగా ట్రాక్టర్లు టాక్సీ పాలసీని వినియోగించుకొని సరఫరా చేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో టాక్సీ చెల్లించిన డబ్బులు యజమానులు తిరిగి చెల్లించాలని అడిగే పరిస్థితి నెలకొంది.

తక్కువ ధరకే..



నూతనంగా ఇంటి నిర్మాణం చేసుకునేవారికి ఇసుక కొరత లేకుండా ఉండడంతోపాటు తక్కువ ధరకే వచ్చే అవకాశముంది. గతంలో అత్యధికంగా ఇసుక తీసుకునేందుకు ఇంటి యజమానులు ఇబ్బందులు పడ్డారు. అధికారంలోకి రాగానే అన్ని శాఖల అధికారులకు ట్రాక్టర్లు పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశా. తక్కువ ధరకే ఇసుక రావడంతో ఇంటి నిర్మాణంతోపాటు అభివృద్ధి పనులకు ఆటంకాలు కలగవు.

– చింతకుంట విజయరమణారావు, ఎమ్మెల్యే, పెద్దపల్లి

పేదలకు మేలు



ఇసుక ట్రాక్టర్ వల్ల కూలీలు, డ్రైవర్‌కు ఉపాధి దొరుకుతుంది. నలుగురు కూలీలు, ఒక డ్రైవర్ ఉంటారు. ఫైనాన్స్‌లో తీసుకున్న ట్రాక్టర్లకు నెలవారీగా వాయిదా పద్ధతిలో కట్టే అవకాశం కలిగింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాన్య, పేద ప్రజలకు మేలు కలిగిస్తుంది.

– కోటగిరి విజేందర్‌గౌడ్, ట్రాక్టర్ యజమాని, మాజీ సర్పంచ్, నీరుకుల్ల

శివునికి రుద్రాభిషేకం

ఆధ్యాత్మికం

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో స్వామివారికి వ్యాపారులు, ప్రజలు రుద్రాభిషేకం చేశారు. సోమవారం హోలీ సందర్భంగా ప్రత్యేక పూజలను పూజారి మహేశ్‌కుమార్ నిర్వహించారు. అన్నపూజ చేశారు. తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఉన్నారు.



సుల్తానాబాద్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న పూజారి మహేశ్‌కుమార్, భక్తులు



పాల్గొన్న భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ పూజలు

జ్యోతినగర్: శ్రీసీతారామ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠ పూజలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని చిలుకలయ్య నూతన ఆలయంలో పూజల్లో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



లక్ష పువ్వులతో అయ్యప్పస్వామికి పూజ

సుల్తానాబాద్: పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అయ్యప్పస్వామికి లక్ష పువ్వులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పూజలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

సాయిబాబా దేవాలయంలో అన్నదానం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద దాతలు భక్తులకు అన్నదానం చేశారు. దాతలు మాట్లాడుతూ.. ప్రతినెల పౌర్ణమి రోజున బాబా ఆలయంలో అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, కరోనా సమయంలో విపత్కర పరిస్థితుల్లో అన్నదాన కార్యక్రమం వాయిదా పడిందన్నారు. తిరిగి యథావిధిగా కొనసాగించేందుకు ఈ పౌర్ణమి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆలయ ప్రధాన కార్యదర్శి జూలూరి అశోక్, వలకట్ల రాజేశ్వరి, రాజేశం, మధురమ్మ, వేణుగోపాల్, విశాల భరత్‌కుమార్, మనిషా, భూమిక, నిషిక, రూపిక, బుర్ర శ్రీనివాస్, రమేశ్, పెగడ చందు, రాజేశ్, యాదగిరి పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు